ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ బుధవారం 10-9-2025 సంపుటి : 1 సంచిక :88 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## రష్యా చమురు కొనుగోళ్లపై రెండోదశ ఆంక్షలు సిద్ధం: ట్రంప్


రష్యా కు వ్యతిరేకంగా రెండోదశ ఆంక్షలను విధించేందుకు సిద్ధమవుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.



రష్యా కు వ్యతిరేకంగా రెండోదశ ఆంక్షలను విధించేందుకు సిద్ధమవుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.మాస్కో నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలకు మిగతా 2లో

## భారత్ వంటి దేశాలపై ఆంక్షలు సరైన నిర్ణయమే: జెలెన్‌స్కీ

రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేసే భారత్ వంటి దేశాలపై ఆంక్షలు విధించడం సరైన నిర్ణయమేనని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు.



రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేసే భారత్ వంటి దేశాలపై ఆంక్షలు విధించడం సరైన నిర్ణయమేనని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు.మాస్కో-కీవ్ మధ్య సంధి మిగతా 2లో

## 800డ్రోన్లతో ఉక్రెయిన్‌పై విరుచుకుపడ్డ రష్యా

ఉక్రెయిన్‌లో రష్యా దళాలు బీభత్సం సృష్టించాయి. ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లోని కేబినెట్ బిల్డింగ్‌పై రష్యా అతిపెద్ద వైమానిక దాడులతో విరుచుకుపడింది.



కీవ్: ఉక్రెయిన్‌లో రష్యా దళాలు బీభత్సం సృష్టించాయి. ఆదివారం ఉదయం ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లోని కేబినెట్ బిల్డింగ్‌పై రష్యా అతిపెద్ద వైమానిక దాడులతో విరుచుకుపడింది. మిగతా 2లో

## ఏపీలో యూరియా కొరత.. మంత్రి అచ్చెన్నాయుడు క్లారిటీ



- యూరియా కొరతపై అన్నదాతలు ఆందోళన చెందవద్దని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.
- శ్రీకాకుళం జిల్లాలో ఎరువుల నిల్వలు పుష్కలంగా ఉన్నాయని ఉద్ఘాటించారు.
- శ్రీకాకుళం రూరల్ మండలం తండెంవలస గ్రామంలో ఎరువులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

యూరియా కొరతపై అన్నదాతలు ఆందోళన చెందవద్దని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఎరువుల నిల్వలు మిగతా 2లో

## అవుట్ స్టాండింగ్ విక్టరీ.. ఆసియా కప్ విజయంపై

# సీఎం చంద్రబాబు అభినందనలు

విశాఖ నగరాభివృద్ధి కోసం అంతర్జాతీయ ఆర్థిక సంస్థ నుంచి విశాఖపట్నం మహానగర పాలక సంస్థ రుణం తీసుకునేందుకు ఒప్పందం కుదిరింది.

సీఎం చంద్రబాబు సమక్షంలో ఐఎఫ్‌సీ-జీవీఎంసీ అధికారులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు.

అనంతరం జీవీఎంసీ అధికారులు ముఖ్యమంత్రితో సమావేశమై త్వరలో చేపట్టబోయే అభివృద్ధి ప్రాజెక్టు గురించి వివరించారు.

రాష్ట్రంలో యూరియా కొరత మరింత తీవ్రతరం అయింది.

యూరియా పంపిణీ కేంద్రాల వద్ద అన్నదాతలు అవసోపాలు పడుతున్నారు.

అంత చేసి కౌంటర్ దగ్గరికి వెళ్లే సరికి నిరాశే మిగులుతోంది.

భారత పురుషుల హాకీ జట్టుకు ఏపీ సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు.

ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఆసియా కప్ 2025లో అత్యుత్తమ విజయం సాధించారని కొనియాడారు.

దక్షిణ కొరియాపై విజయం సాధించి 8 ఏళ్ల తర్వాత టైటిల్ సాధించిందని పేర్కొన్నారు.

**ఆసియా కప్ విజయం.. భారత క్రీడలో గర్వించదగ్గ మైలురాయి**


**7 రేక్‌ల యూరియా పంపండి: కేంద్రమంత్రికి చంద్రబాబు ఫోన్**

**విశాఖ నగర అభివృద్ధికి ఐఎఫ్‌సీ నిధులు**

**2026లో జరిగే ప్రపంచ కప్‌కు వారికి శుభాకాంక్షలు."**

విశాఖపట్నం: విశాఖ నగరాభివృద్ధి కోసం అంతర్జాతీయ ఆర్థిక సంస్థ నుంచి విశాఖపట్నం మహానగర పాలక సంస్థ రుణం తీసుకునేందుకు ఒప్పందం కుదిరింది.సీఎం చంద్రబాబు సమక్షంలో ఐఎఫ్‌సీ-జీవీఎంసీ అధికారులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. అనంతరం జీవీఎంసీ అధికారులు ముఖ్యమంత్రితో సమావేశమై త్వరలో చేపట్టబోయే అభివృద్ధి ప్రాజెక్టు గురించి వివరించారు. ఈ

జీవీఎంసీ అధికారులు ముఖ్యమంత్రితో సమావేశమై త్వరలో చేపట్టబోయే అభివృద్ధి ప్రాజెక్టు గురించి వివరించారు. ఈ ఒప్పందంతో భారతదేశంలో మొదటిసారిగా అంతర్జాతీయ ఆర్థిక సంస్థ నుంచి ప్రత్యక్ష రుణం పొందిన మున్సిపల్ కార్పొరేషన్‌గా జీవీఎంసీ నిలిచిందని అధికారులు తెలిపారు.



ఒప్పందంతో భారతదేశంలో మొదటిసారిగా అంతర్జాతీయ ఆర్థిక సంస్థ నుంచి మిగతా 2లో

## ఒక మూగ బాలికను రక్షించలేకపోయింది ఈ ప్రభుత్వం!



- విశాఖ సీతమ్మధారలో 13 ఏళ్ల బాలికపై అత్యాచారం
- మతిస్థిమితం లేని మూగ బాలికపై ఇద్దరు బాలుర అఘాయిత్యం
- తల్లిదండ్రుల ఫిర్యాదుతో నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ఘటనపై తీవ్రంగా స్పందించిన వైసీపీ నేత రోజా
- ఇది రాక్షస ప్రభుత్వమా అంటూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

విశాఖపట్నంలో మతిస్థిమితం లేని 13 ఏళ్ల మూగ బాలికపై ఇద్దరు బాలురు అత్యాచారం చేయడం తీవ్ర కలకలం రేపింది. మిగతా 2లో

# 'అసుర.. అసుర.. భూబకాసుర'..

**400కోట్ల విలువైన ఆలయ భూములపై చంద్రబాబు కన్ను**

ముఖ్యమంత్రి చంద్రబాబు భూబకాసురుడుగా మారాడని, ఆఖరికి ఆలయ భూములను సైతం వదలకుండా అయిన వారికి కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నాడని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు.

మచిలీపట్నం గొడుగుపేట వేంకటేశ్వరస్వామికి చెందిన రూ.400 కోట్ల విలువైన ఆలయ భూములను ఎగ్జిబిషన్ గ్రౌండ్, గోల్ఫ్‌క్లబ్‌ల ముసుగులో కావాల్సిన వారికి దారాదత్తం చేసేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ హిందూసమాజం సహించదని హెచ్చరించారు.




ముఖ్యమంత్రి చంద్రబాబు భూబకాసురుడుగా మారాడని, ఆఖరికి ఆలయ భూములను సైతం వదలకుండా అయిన వారికి కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నాడని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మచిలీపట్నం గొడుగుపేట వేంకటేశ్వరస్వామికి చెందిన రూ.400 కోట్ల విలువైన ఆలయ భూములను మిగతా 2లో

## రాహుల్ గాంధీ ప్రధాని కావడం దేశానికి అవసరం



రాహుల్ గాంధీ ప్రధాని కావడం దేశానికి చాలా అవసరమని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని పార్టీ నేతలను ఉద్దేశించి మాట్లాడారు

అందరం కలిసికట్టుగా పనిచేసి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు.

## జగన్.. వైద్య కళాశాలల పీపీపీ విధానంపై

# బహిరంగ చర్చకు సిద్ధమా?

**"తాడేపల్లిలో జగన్ ప్యాలెస్ నిర్మించుకున్నారు.**

నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో నడపాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయంపై బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నట్లు ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

మీరు సిద్ధమేనా? అంటూ జగన్‌కు సవాల్ విసిరారు.

పీపీపీ విధానంలో బోధనాసుపత్రులను నిర్వహించడం వల్ల వైద్య విద్య మెరుగుపడుతుందని, రోగులకు ఉత్తమ వైద్యసేవలు అందుతాయని చెప్పారు.



అమరావతి: నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో నడపాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయంపై బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నట్లు ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.మీరు సిద్ధమేనా? అంటూ జగన్‌కు సవాల్ విసిరారు. మిగతా 2లో

## యూరియా కొరత బీఆర్ఎస్, బీజేపీ కుట్ర



- ఎరువుల విషయంలో తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు.
- ఎరువుల కొరతతో రైతులు ఆందోళనలో ఉన్నారన్నారు.
- ఎరువుల తయారీ, సరఫరాపై పూర్తి ఆధిపత్యం కేంద్రప్రభుత్వానిదేనన్నారు మిగతా 2లో

## చివరకు కాళేశ్వరమే

# మీకు దిక్కైంది

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పు పట్టే సీబీఐకి రేవంత్ రెడ్డి కాళేశ్వరం కేసును అప్పగించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.

కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని ప్రజల సొమ్ముతో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటు చేసి ఇప్పుడు కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా కేసును సీబీఐకి అప్పగించారని మండిపడ్డారు.

కాళేశ్వరంపై కాంగ్రెస్ పార్టీ ఎన్ని దిక్కుమాలిన మాటలు మాట్లాడినా మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టుకు చివరకు కాళేశ్వరమే దిక్కైందని ఎద్దేవా చేశారు.

ఎక్కడైనా తల వద్ద శంకుస్థాపన చేస్తారు. మల్లన్నసాగర్ వద్ద శంకుస్థాపన చేస్తే కాళేశ్వరం పేరు చెప్పాల్సి వస్తుందని తోక అయిన గండిపేట వద్ద సీఎం శంకుస్థాపన చేయబోతున్నారని విమర్శించారు.

**గండిపేటకు మీరు తెస్తున్నది కాళేశ్వరం జలాలు కాదా?**

**అదే 'కూళేశ్వరం' నీళ్లను హైదరాబాద్‌కు తెస్తున్నారు**



"గుండెకాయను వదిలిపెట్టి గండిపేట వద్ద చేస్తున్నారు. గండిపేటకు మీరు తెస్తున్నది కాళేశ్వరం జలాలు కాదా? మల్లన్న సాగర్ నుంచే నీరు హైదరాబాద్‌కు తీసుకొస్తున్నారు. కాళేశ్వరం నీళ్లు వాడుకుంటూ మాపైనే దుష్ప్రచారం చేస్తున్నారు." అని అన్నారు.

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పు పట్టే సీబీఐకి రేవంత్ రెడ్డి కాళేశ్వరం కేసును అప్పగించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మిగతా 2లో

## ఆ 3 కేసులను సీబీఐకి ఎందుకివ్వరు



- గొర్రెల స్కాం బాధ్యులపై చర్యలేవీ?
- రాష్ట్ర ప్రభుత్వానికి బండి సంజయ్ ప్రశ్న
- డైలీ సీరియల్‌లా ఫోన్ ట్యాపింగ్ కేసును సాగదీస్తున్నారని విమర్శ

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన విద్యుత్తు కొనుగోళ్ల ఒప్పందంలో, ఫార్ములా ఈ రేస్‌లో అవకతవకలు, ఫోన్ ట్యాపిం గ్ కేసుల్లో సీబీఐ విచారణను ఎందుకు కోరడం లేదని మిగతా 2లో

## రష్యా చమురు కొనుగోళ్లపై రెండోదశ ఆంక్షలు సిద్ధం: ట్రంప్

వీటి సెగ తగలొచ్చని ఆయన సూచనప్రాయంగా వెల్లడించారు. రష్యా ఉక్రెయిన్ పై అతిపెద్ద దాడి చేసిన తర్వాత ట్రంప్ నుంచి ఈ ప్రకటన వెలువడటం గమనార్హం. ఈ దాడిలో ఉక్రెయిన్ ప్రభుత్వ కాంప్లెక్స్‌ను మాస్కో దళాలు ధ్వంసం చేశాయి. ఈసందర్భంగా శ్వేతసౌధంలో జరిగిన సమావేశంలో విలేకర్లు మాట్లాడుతూ రష్యా లేదా చమురు కొనుగోలు దేశాలపై చర్యలు తీసుకొంటారా..? అని ప్రశ్నించారు. దానికి ఆయన అవును అని సమాధానం ఇచ్చారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం సుదీర్ఘకాలం కొనసాగడంపై అమెరికా ప్రభుత్వంలో నెలకొన్న అసంతృప్తి ఆయన వ్యాఖ్యల్లో కనిపిస్తోంది. తాజాగా అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ తాము రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై రెండోవిడత ఆంక్షలు విధించడానికి సిద్ధమవుతున్నట్లు వెల్లడించారు. రష్యా ఆర్థికవ్యవస్థ కుప్పకూలితేనే పుతిన్ చర్చల దారిలోకి వస్తారని వ్యాఖ్యానించారు. ఇక అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రత్యేక అధికారాలను వాడి దేశాలపై పన్నులు విధించడం చట్ట విరుద్ధం అని అమెరికా ఫెడరల్ కోర్టు ఇటీవలే పేర్కొంది. దీనిపై ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే అక్కడ కూడా న్యాయమూర్తులు ఈ తీర్పును సమర్థిస్తే.. టారిఫ్‌ల రూపంలో వసూలుచేసిన సొమ్ములు వెనక్కి ఇచ్చేస్తారా..? అనే ప్రశ్న ఎదురైంది. దీనిపై ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ స్పందించారు. "మేము దాదాపు సగానికి పైగా టారిఫ్ సొమ్ములను తిరిగి ఇచ్చేయాల్సి వస్తుంది. ఇది ఖజానాపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుంది. న్యాయస్థానం చెబితే మేము చేసి తీరాల్సిందే.

## భారత్ వంటి దేశాలపై ఆంక్షలు సరైన నిర్ణయమే: జెలెన్‌స్కీ

కుదిర్చేందుకు భారత్ దౌత్య యత్నాలు చేస్తున్నా ఆయన నుంచి ఇటువంటి వ్యాఖ్యలు రావడం గమనార్హం. జెలెన్‌స్కీ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ "రష్యాతో వ్యాపార లావాదేవీలు చేస్తున్న దేశాలపై టారిఫ్‌లు విధించడం సరైన చర్యే" అని పేర్కొన్నారు. ఇటీవల షాంఘై సహకార సంస్థ సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ తియాంజెన్‌లో చైనా అధినేత జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్ తో కలిసి వేదిక పంచుకోవడంపై స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. అలాస్కాలో ట్రంప్-పుతిన్ చర్చలు విఫలమైన నేపథ్యంలో రష్యాపై మరిన్ని ఆంక్షలు విధించేందుకు అమెరికా సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో జెలెన్‌స్కీ ప్రకటన వెలువడటం గమనార్హం. నేషనల్ ఎకనామిక్ కౌన్సిల్ డైరెక్టర్ కెవిన్ హస్సెట్ మాస్కోపై మరిన్ని సరికొత్త ఆంక్షలు విధిస్తారని వెల్లడించారు. "ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న యుద్ధంలో సహకరించే వారిపై ఆంక్షలు అమలయ్యేలా చూసే బాధ్యత మాదే. ఉదాహరణకు భారత్ ఇంకాఓరష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోంది. ఈ నేపథ్యంలో దీనిపై స్పందించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. ఆంక్షల స్థాయి.. వాటిని విధించిన సమయంపై ప్రస్తుతం, భవిష్యత్తులో కూడా మాట్లాడుకొంటారు" అని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో ఉక్రెయిన్ తో యుద్ధాన్ని ముగించాలని భారత్ కూడా ప్రయత్నాలు చేస్తోంది. ప్రధాని మోదీ అటు పుతిన్, ఇటు జెలెన్‌స్కీతో చర్చలు జరుపుతున్నారు. గత నెల రెండో వారంలో పుతిన్‌తో భేటీకి ముందు ఉక్రెయిన్ అధినేతతో మాట్లాడారు. "ఉక్రెయిన్‌కు సంబంధించి ఇటీవలి పరిణామాలపై జెలెన్‌స్కీతో మాట్లాడి, ఆయన అభిప్రాయాలు తెలుసుకున్నాను.

## 800డ్రోన్లతో ఉక్రెయిన్‌పై విరుచుకుపడ్డ రష్యా

ఈ దాడిలో చిన్నారి సహా ఇద్దరు మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఉక్రెయిన్ దేశంపై రష్యా 805 డ్రోన్లతో దాడులు జరిపింది. వీటిలో పదుల సంఖ్యలో డ్రోన్లు, మిసైళ్లు ఉక్రెయిన్ కేబినెట్ బిల్డింగ్‌పై దాడి చేశాయి. బిల్డింగ్‌పై మొదట దట్టమైన పొగ కమ్ముకుంది. తేరుకునే లోపే కేబినెట్ బిల్డింగ్‌పై రష్యా ఆర్మీ.. డ్రోన్లు, మిసైళ్లను ప్రయోగించింది. ఫలితంగా సగానికిపై కేబినెట్ బిల్డింగ్ ధ్వంసమైంది. అయితే, రష్యా దాడిని ఉక్రెయిన్ బలగాలు తిప్పికొట్టాయి. 747 డ్రోన్లు, నాలుగు మిస్సైళ్లను నిర్వీర్యం చేశామని ఉక్రెయిన్ మిలటరీ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ తైమూర్ టకాచెంకో తెలిపారు. ఇక, తొమ్మిది మిస్సైళ్లు, 56 డ్రోన్ దాడులు దేశవ్యాప్తంగా 37 ప్రాంతాల్లో దాడులు జరిపాయి. ఎనిమిది ప్రాంతాల్లో కూలిన డ్రోన్లు, మిస్సైళ్ల శకలాలు పడ్డాయి. రష్యా భారీ ఎత్తున దాడులకు తెగబడటానికి ఉక్రెయిన్ కారణమని తెలుస్తోంది. హంగేరీ, స్లోవాకియా దేశాలకు రష్యా తన ప్రధాన చమురు కేంద్రమైన డ్రుఝ్బా నుంచి చమురు సరఫరా చేస్తోంది. ఇటీవల, రష్యాలోని బ్రయాన్స్ ప్రాంతం ఉనేచా నగరంలో డ్రుఝ్బా ఆయిల్ పైప్‌లైన్‌పై ఉక్రెయిన్‌పై దాడి చేసింది. ఉక్రెయిన్ డ్రోన్ దళాలు 'కామికాజే డ్రోన్స్' ఉపయోగించి డ్రుఝ్బా బూస్టర్ పంప్ స్టేషన్, ట్యాంక్ ఫార్మ్, ప్రధాన పంప్ విభాగాల్ని పేల్చివేసింది. రష్యా తమ దేశంపై కొనసాగిస్తున్న యుద్ధ ప్రయత్నాలు నిలువరించేందుకు ఉక్రెయిన్ ఈ దాడి చేసింది. ఉనేచా చమురు కేంద్రం నుంచి స్టేషన్ ద్వారా సంవత్సరానికి 60 మిలియన్ టన్నుల ముడి చమురు రవాణా జరుగుతుంది.

## శ్రీకాళహస్తి దేవస్థానానికి గాలి జనార్ధన్ రెడ్డి సోదరులు



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:** శ్రీకాళహస్తి దేవస్థానాన్ని బెంగళూరు పారిశ్రామికవేత్త గాలి జనార్ధన్ సోదరులు గాలి సోమశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, భాస్కర్ సోమవారం దర్శించుకున్నారు. వీరిని ఆలయ అధికారులు సాదరంగా ఆహ్వానించి, స్వామివారికి మరియు అమ్మవారికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం మృత్యుంజయ ప్రాంగణంలో వేదపండితులు వేద మంత్రోచ్చారణల నడుమ వారికి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు అతిథులకు స్వామివారి మరియు అమ్మవారి చిత్రపటాలను అందజేసి సత్కరించారు.

## వైసిపి యువ నాయకుడు మొగరాల గణేష్ జన్మదిన వేడుకలు



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:** శ్రీకాళహస్తి వైయస్సార్సీపి నాయకుడు మొగరాల గణేష్ జన్మదినాన్ని స్థానిక వైస్సార్సీపీ ఆఫీస్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మరియు మిత్రబృందం కలిసి కేక్ కట్ చేసి మొగరాల గణేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి సురేష్, ఉత్తరాది శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, పూడి రవికుమార్, సాధన మున్నా రాయల్, కొల్లూరు హరినాథ్ నాయుడు, పెరుమాళ్ చౌదరి, రాము, సుధీర్, ప్రసాద్, ధన తదితరులు పాల్గొన్నారు.

## అవుట్ స్టాండింగ్ విక్టరీ.. ఆసియా కప్ విజయంపై సీఎం చంద్రబాబు అభినందనలు

ప్రత్యక్ష రుణం పొందిన మున్సిపల్ కార్పొరేషన్‌గా జీవీఎంసీ నిలిచిందని అధికారులు తెలిపారు. ప్రాజెక్టులో భాగంగా విశాఖపట్నంలోని మధురవాడ జోన్2లో ఆధునిక మురుగునీటి వ్యవస్థను అభివృద్ధి చేయనున్నారు. మొత్తం రూ.553 కోట్లు వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టులో రూ.498 కోట్లను ఐఎఫ్‌సీ రుణంగా ఇవ్వనుంది. మిగిలిన మొత్తంలో అమృత్ 2.0 నుంచి రూ.45.64 కోట్లు, జీవీఎంసీ సొంత నిధులు రూ.9.36 కోట్లు వినియోగించనుంది. జీవీఎంసీ తన సొంత ఆదాయ వనరుల ద్వారా ఈ రుణాన్ని తిరిగి ఐఎఫ్‌సీకి చెల్లించనుంది. 15 సంవత్సరాల కాలపరిమితి కలిగిన ఈ రుణానికి వడ్డీ రేటు 8.15 శాతం (ఫ్లోటింగ్)గా నిర్ణయించారు. త్వరలో మొదలయ్యే మధురవాడ మురుగునీటి ప్రాజెక్టుతో 100 శాతం అండర్‌గ్రౌండ్ మురుగునీటి నెట్‌వర్క్, ఆధునిక పంపింగ్, లిఫ్టింగ్ స్టేషన్లు, అత్యాధునిక శుద్ధి కేంద్రం ఏర్పాటు చేసి నీటిని రీసైక్లింగ్ చేయనున్నారు. 30 ఏళ్ల జనాభా వృద్ధి అవసరాలను దృష్టిలో పెట్టుకొని దీనిని డిజైన్ చేశారు. రాష్ట్రంలో యూరియా కొరత మరింత తీవ్రతరం అయింది. యూరియా పంపిణీ కేంద్రాల వద్ద అన్నదాతలు అపసోపాలు పడుతున్నారు. అంత చేసి కౌంటర్ దగ్గరికి వెళ్లే సరికి నిరాశే మిగులుతోంది. డిమాండ్ తగ్గ యూరియ బస్తాలు ఇవ్వడం లేదు. గంటల కొద్ది క్యూలైన్ లో నిలబడితే వెళితే ఒక్క బస్తా మాత్రమే ఇస్తున్నారు. దీంతో తాము పంటలు ఎలా పండించాలని ప్రశ్నిస్తున్నారు. డిమాండ్ తగిన విధంగా యూరియా బస్తాలు ఇవ్వాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో యూరియా కొరతపై సీఎం చంద్రబాబు నాయుడు దృష్టి పెట్టారు. ఆర్టీజీఎస్, తురకపాలెం ఆరోగ్య పరిస్థితి, యూరియా సరఫరా, ఉల్లి కొనుగోళ్లపై సమీక్షించిన ఆయన కేంద్రమంత్రి జేపీ నడ్డా కు ఫోన్ చేశారు. యూరియా సమస్య లేకుండా చూడాలని, ఆంధ్రప్రదేశ్‌కు వెంటనే కేటాయించాలని కోరారు. కాకినాడకు వచ్చే షిప్‌లో 7 రేక్‌ల యూరియా రాష్ట్రానికి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. భారత పురుషుల హాకీ జట్టుకు ఏపీ సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఆసియా కప్ 2025లో అత్యుత్తమ విజయం సాధించారని కొనియాడారు. దక్షిణ కొరియాపై విజయం సాధించి 8 ఏళ్ల తర్వాత టైటిల్ సాధించిందని పేర్కొన్నారు. ఈ విజయం భారత క్రీడలో గర్వించదగ్గ మైలురాయి అని చెప్పారు. యువ అథ్లెట్ల ధైర్యం, పట్టుదలకు ఉదాహరణ అన్నారు. భారతదేశ హాకీ వారసత్వాన్ని ఇకపైనా ముందుకు తీసుకెళ్తారని ఆకాంక్షించారు. ప్రపంచ వేదికపై మరిన్ని చిరస్మణీయ ప్రదర్శనలు ఇస్తారని విశ్వసిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. 8 సంవత్సరాల తర్వాత హాకీలో ఆసియా కప్ గెలిచిన టీమ్ కు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ లో పోస్ట్ చేశారు. దక్షిణకొరియాపై ఎనిమిదేళ్ల తర్వాత సాధించిన ఈ విజయం.. అవుట్ స్టాండింగ్ విక్టరీగా నిలుస్తుందని పేర్కొన్నారు. భారత క్రీడారంగంలో ఇది గర్వించదగిన మైలురాయిగా నిలుస్తుందన్నారు. యువ అథ్లెట్లు దేశ హాకీ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తారని ఆకాంక్షించారు. "బిహార్‌లోని రాజ్‌గిర్‌లో జరిగిన ఆసియా కప్ 2025లో భారత పురుషుల హాకీ జట్టు అద్భుతమైన విజయం సాధించినందుకు అభినందనలు. డిఫెండింగ్ ఛాంపియన్స్ దక్షిణ కొరియాపై 4-1 తేడాతో విజయం సాధించి ఎనిమిది సంవత్సరాల తర్వాత మా జట్టు టైటిల్‌ను తిరిగి పొందింది. ఈ విజయం భారత క్రీడలో గర్వించదగ్గ మైలురాయి. భావితరాల యువ అథ్లెట్లకు ధైర్యం, పట్టుదలకు ఈ విజయం ఉదాహరణగా నిలుస్తుంది. మన ఆటగాళ్ళు భారతదేశ గొప్ప హాకీ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడం కొనసాగిస్తారని, ప్రపంచ వేదికపై మరిన్ని చిరస్మరణీయ ప్రదర్శనలను చేస్తారని నేను విశ్వసిస్తున్నాను. 2026లో జరిగే ప్రపంచ కప్‌కు వారికి శుభాకాంక్షలు." అని సీఎం చంద్రబాబు ఎక్స్‌లో చేసిన పోస్టులో పేర్కొన్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కూడా ఆసియా కప్ గెలిచిన హాకీ టీమ్ కు అభినందనలు తెలిపారు. 8 సంవత్సరాల తర్వాత టైటిల్ సాధించి.. జాతిని గర్వపడేలా చేశారంటూ ప్రశంసలు కురిపించారు. ఈ విజయం యువ అథ్లెట్లలో స్ఫూర్తిని నింపడంతో పాటు.. చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. భారత హాక జట్టు ప్రపంచ వేదికపై మరిన్ని విజయాలు సాధించాలని మంత్రి మండిపల్లి ఆకాంక్షించారు. సీపీఎస్ ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు చెప్పింది. మొదటి విడత డీఏ బకాయిలను విడుదల చేసింది ఏపీ ప్రభుత్వం. త్వరలోనే మిగిలిన సీపీఎస్ ఉద్యోగులు అందరికీ 90శాతం బకాయిలు చెల్లించేందుకు ఏర్పాట్లు చేసింది ఏపీ ప్రభుత్వం. సుమారు ఆరు విడుతలుగా ఈ మొత్తం చెల్లింపునకు నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఒక్కో ఉద్యోగికి రూ. 40వేల నుంచి రూ.70వేల వరకు వారి అకౌంట్లకు జమచేసింది ప్రభుత్వం. మిగిలిన వారికి ఆరు విడతల్లో అంటే ఒక్కో ఉద్యోగికి రూ. 2 లక్షల నుంచి రూ.4 లక్షల వరకూ బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. డీఏ బకాయిల విడుదల పట్ల ఏపీ సచివాలయ సీపీఎస్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు కోట్ల రాజేష్, నాపా ప్రసాద్‌లు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రైజింగ్ -2047 లో బ్యాంకర్ల పాత్ర కీలకమైనదన్నారు. 3.87 లక్షలతో తలసరి ఆదాయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్ర భాగాన నిలిచిందని, వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో దేశంలోనే రాష్ట్రం నంబర్ వన్ గా ఉందని చెప్పారు. వ్యవసాయ రంగంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. రైతులకోసం రుణమాఫీ, రైతుభరోసా, ఉచిత విద్యుత్ వంటి కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. వార్షిక రుణ ప్రణాళికలో మొదటి క్వార్టర్ లోనే 33.64 శాతం సాధించడం అభినందనీయం అన్నారు. ఆస్తుల తాకట్టు, ఫిక్స్ డ్ డిపాజిట్లు చేయాలని రైతులకు ఒత్తిడి చేయవద్దన్నారు.

## చివరకు కాళేశ్వరమే మీకు దిక్కైంది

కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని ప్రజల సొమ్ముతో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటు చేసి ఇప్పుడు కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా కేసును సీబీఐకి అప్పగించారని మండిపడ్డారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ పార్టీ ఎన్ని దిక్కుమాలిన మాటలు మాట్లాడినా మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టుకు చివరకు కాళేశ్వరమే దిక్కైందని ఎద్దేవా చేశారు. ఎక్కడైనా తల వద్ద శంకుస్థాపన చేస్తారు. మల్లన్నసాగర్ వద్ద శంకుస్థాపన చేస్తే కాళేశ్వరం పేరు చెప్పాల్సి వస్తుందని తోక అయిన గండిపేట వద్ద సీఎం శుంకుస్థాపన చేయబోతున్నారని విమర్శించారు. పత్రికలలో మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు ప్రారంభోత్సవం ప్రకటనలు ఇచ్చారన్నారు. కాళేశ్వరం కూళేశ్వరం అని మాట్లాడిన వారే ఇప్పుడు అదే కాళేశ్వరం నీళ్లు తెచ్చి హైదరాబాద్ ప్రజలుక నీళ్ళు ఇస్తామని అంటున్నారంటే తెలంగాణకు కాళేశ్వరం కల్పతరువు అని సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చెప్పక చెప్పినట్లు అయిందన్నారు. గండిపేటకు తీసుకువస్తున్నవి కాళేశ్వరం నీళ్లా కాదా దీనికి సీఎం సమాధానం చెప్పాలన్నారు. కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేసినందుకు సీఎం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసారు. కాళేశ్వరం నీళ్లతో వచ్చే కీర్తి కోసం ప్రయత్నం చేస్తూనే మరో వైపు కాళేశ్వరం ప్రాజెక్టును బద్నం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి తీరు తల్లిపాలు తాగి రొమ్ముగుద్దిన చందంగా ఉందని ఎద్దేవా విమర్శించారు. గుండెకాయను వదిలి గండిపేట వద్ద శంకుస్థాపన చేస్తున్నారంటే ప్రజలను ఎక్కువ కాలం మోసం చేయలేరన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి కాళేశ్వరంలో లక్ష కోట్ల రూపాయల కుంభకోణం అయిందని ఆరోపిస్తున్నారు. కానీ రేవంత్ రెడ్డికి పిల్లనిచ్చిన మామ పద్మారెడ్డి 94 వేల కోట్లు ఖర్చైన ప్రాజెక్టులో ఓ వైపు నీళ్లు కనిపిస్తుంటే లక్ష కోట్ల అవినీతి ఎలా అవుతుందని కొట్టిపారేసినా సీఎం బుద్ధి మారడం లేదని కేటీఆర్ విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీలో ఒక్క బ్లాక్ కోసం రూ. 250-300 కోట్లు ఖర్చు అయింది. ఎన్డీఎస్ ఏ రిపోర్టు ప్రకారం మేడిగడ్డలో 7వ బ్లాక్ ఒక్కటే రిపేర్ చేస్తే సరిపోతుందని చెప్పారు. మరి మేడిగడ్డలోని ఏడవ బ్లాక్ ను పునర్మిరిస్తామని ఏజెన్సీనే ముందుకువస్తే ప్రజల సొమ్ము ఎక్కడ వృథా అయిందని సీఎంను ప్రశ్నించారు. కాళేశ్వరంలో ఒక్కరూపాయి కూడా వృథా కాలేదన్నారు. ఓ వైపు గోదావరి నీళ్లను వాడుకుంటూ మరో వైపు చిల్లర ప్రచారం చేస్తున్నందుకు సీఎం ముక్కు నేలకు రాసి ప్రజలకు క్షమాపణలు చెప్పాలన్నారు.

విడుతల వారీగా స్కామ్ లు

18 మే 2023న నాటి సీఎం కేసీఆర్ అధ్యక్షతన జరిగిన కేబినెట్ లో రూ. 11 వందల కోట్ల వ్యయంతో కొండపోచంపల్లి నుంచి భాగ్యనగరానికి నీళ్లు తీసుకువచ్చేందుకు చర్చించి ఆమోదించారు. జంట జలాశయాలతో పాటు హుస్సెన్ సాగన్ కు గోదావరి జలాలు తీసుకువచ్చే ప్రణాళికలు చేశామన్నారు. కానీ ఈ ప్రభుత్వం ఏడు రేట్లు పెంచి రూ. 7380 కోట్ల వ్యయం పెంచారని మండిపడ్డారు. కేవలం గ్రావిటీ ద్వారా కేవలం రూ. 11 వందల కోట్లతో పూర్తయ్యే ఈ పనికి ఎందుకు ఈ వ్యయం పెంచారని ప్రశ్నించారు. ఇది స్కామ్ కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్కామ్ లను కూడా విడతల వారీగా చేస్తోందని ధ్వజమెత్తారు. నేడు సీఎం రేవంత్‌రెడ్డి చేయనున్న మూసీ నది పునరుజ్జీవం శంకుస్థాపనపై మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శలు చేశారు. శంకుస్థాపన చేయాల్సి వస్తే కొండపోచమ్మసాగర్ వద్ద చేయాలి.. లేదా మల్లన్నసాగర్ వద్ద చేయాలన్నారు. కానీ గండిపేట వద్ద చేస్తున్నారని ఎద్దేవా చేశారు. "గుండెకాయను వదిలిపెట్టి గండిపేట వద్ద చేస్తున్నారు. గండిపేటకు మీరు తెస్తున్నది కాళేశ్వరం జలాలు కాదా? మల్లన్న సాగర్ నుంచే నీరు హైదరాబాద్‌కు తీసుకొస్తున్నారు. కాళేశ్వరం నీళ్లు వాడుకుంటూ మాపైనే దుష్ప్రచారం చేస్తున్నారు." అని అన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ పేరుతో కొత్త నాటకానికి తెరలేపారని కేటీఆర్ ఆరోపించారు. పీసీ ఘోష్ కమిషన్‌తో కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేదని విమర్శించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విమర్శనాస్త్రాలు సంధించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్ కక్షగట్టారని, కమిషన్ పేరుతో టైంపాస్ చేశారని అన్నారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 19 రిజర్వాయర్లు. కాళేశ్వరం అంటే మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయకసాగర్. కాళేశ్వరం ద్వారా 240 టీఎంసీల నీటి వినియోగం జరిగింది. అలాంటి ప్రాజెక్టుపై సీఎం రేవంత్ రెడ్డి కక్ష గట్టారు. కాంగ్రెస్ కాళేశ్వరంపై ఎన్నికల ముందు నుండే అడ్డమైన ఆరోపణలు చేస్తోంది. సీబీఐ, ఈడీలు బీజేపీ జేబు సంస్థలంటూ రాహుల్ గాంధీ తీవ్రమైన ఆరోపణలు చేస్తారు. కానీ, ఆయన విమర్శించే సీబీఐకే రేవంత్ కాళేశ్వరం కేసు అప్పగించారు. ఇవాళేమో మూసీ పునరుజ్జీవం(జలాల అనుసంధానం) పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పెద్ద ప్రకటనలు చేస్తోంది. మల్లన్న సాగర్ వద్ద కాకుండా తలాతోకా లేకుండా గండిపేట వద్ద శంకు స్థాపన చేస్తున్నారు. కాళేశ్వరం కూళేశ్వరం అయ్యింది అని తప్పుదోవ పట్టించిన కాంగ్రెస్ అదే ప్రాజెక్టు నీళ్లను హైదరాబాద్‌కు తెస్తున్నారు. అదే కాళేశ్వరం ద్వారా గంధమల్ల రిజర్వాయర్‌కి సీఎం రేవంత్ శంకుస్థాపన చేస్తారు. కాళేశ్వరం నీళ్లు వాడుకుంటూనే.. కాళేశ్వరంపై సీఎం రేవంత్ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ రోజు హైదరాబాద్ తెస్తున్న నీళ్లు కాళేశ్వరం ప్రాజెక్టువి అవునో.. కాదా ఆయన సమాధానం చెప్పాలి.

## 'అసుర.. అసుర.. భూబకాసుర'..

ఎగ్జిబిషన్ గ్రౌండ్, గోల్ఫ్‌క్లబ్‌ల ముసుగులో కావాల్సిన వారికి దారాదత్తం చేసేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ హిందూసమాజం సహించదని హెచ్చరించారు. ఆలయ భూములను కాజేసేందుకు రాత్రికి రాత్రే చదును చేసే కార్యక్రమాన్ని కూడా ప్రారంభించడం దారుణమని అన్నారు. చంద్రబాబు అండతో, ఎంపీ కేశినేని చిన్ని చేస్తున్న ఈ దురాగతాన్ని న్యాయపోరాటం ద్వారా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఇంకా ఆయనేమన్నారంటే...హిందూ ధర్మాన్ని పరిరక్షిస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, విలువైన ఆలయ భూములను పద్ధతి ప్రకారం తమ వారికి దోచిపెట్టడమే లక్ష్యంగా పనిచేస్తోంది. మచిలీపట్నంలోని గొడుగుపేట వేంకటేశ్వర స్వామి ఆలయానికి చెందిన 40 ఎకరాల భూమిని నిబంధనలకు విరుద్ధంగా ఎగ్జిబిషన్ గ్రౌండ్, గోల్ఫ్ క్లబ్‌లకు ఎలా కేటాయిస్తారు? గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో శిధిలావస్థకు చేరిన ఈ ఈ ఆలయ అభివృద్ధికి రూ. 1.80 లక్షలు కేటాయించి వైయస్ జగన్ జీర్ణోద్దరణ చేశారు. నేడు కూటమి ప్రభుత్వం మాత్రం విలువైన ఆ ఆలయ భూములు కబ్జా చేసేందుకు కలెక్టర్‌ని అడ్డం పెట్టుకుని పావులు కదుపుతోంది. రైతులు వ్యవసాయం చేసుకునేందుకు కౌలుకిచ్చిన ఈ భూముల్లో టీడీపీ ఎంపీ కేశినేని చిన్ని ఆదేశాలతో రాత్రికిరాత్రే కంకర, మట్టి, ఇసుక తరలించి లెవలింగ్ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్దంగా చేసిన ఈ భూకేటాయింపులను హిందూ ధర్మపరిరక్షణ సంఘాలు చూస్తూ ఊరుకోవు. ఒక్క గజం భూమి కూడా కబ్జా కానివ్వం. ఈ భూముల వ్యవహారంపై అవసరమైతే న్యాయస్థానాల్లోనే వైఎస్సార్‌సీపీ పోరాడుతుంది.

సనాతన ధర్మ పరిరక్షకులు దీనిపై స్పందించాలి:

మచిలీపట్నంలో గొడుగుపేట వేంకటేశ్వరస్వామి ఆలయానికి చెందిన సుమారు 40 ఎకరాల భూమిని దోచుకోవడానికి కుట్రలు చేస్తున్నారు. అందులో భాగంగా 35 ఎకరాలు ఎగ్జిబిషన్ గ్రౌండ్ పేరిట, మరో 5 ఎకరాలను గోల్ఫ్ క్లబ్ ఏర్పాటు పేరిట భారత్ గోల్ఫ్ ప్రైవేట్ లిమిటెడ్‌కి కేటాయించాలని సూచిస్తూ స్వయంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ప్రిన్సిపల్ సెక్రటరీకి లేఖ రాయడం అనుమానాస్పదంగా కనిపిస్తోంది. సీఎం చంద్రబాబు అండతో స్థానిక ఎంపీ కేశినేని చిన్ని ఆదేశాలతో కలెక్టరే ఈ భూపందేరం వ్యవహారాన్ని దగ్గరుండి నడిపిస్తున్నారు. కూటమి నాయకులు ఆలయ భూములను కాజేస్తున్నారని మేం చేసే ఆరోపణలు కాదు.. టీడీపీ అనుకూల పత్రిక ఆంధ్రజ్యోతిలో కూడా 'అయ్యో సామీ' పేరిట కథనం ప్రచురించింది. విజయవాడ ఉత్సవ్ పేరుతో ఎగ్జిబిషన్ గ్రౌండ్ కోసం దేవాదాయ శాఖ భూమిలిచ్చేయడాన్ని వైఎస్సార్‌సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. సనాతన ధర్మానికి బ్రాండ్ అంబాసిడర్లుగా ప్రచారం చేసుకునే బీజేపీ నాయకులు, ఆలయ భూములను అప్పనంగా కట్టబెట్టేస్తుంటే చోద్యం చూడటం ఆశ్చర్యకరమైన విషయం. దీనికి బీజేపీ అధ్యక్షుడు మాధవ్, ఎంపీ పురంధీశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు సమాధానం చెప్పాలి. రిక్రియేషన్ ముసుగులో పేకాట ఆడుకోవడం కోసం భూములు కట్టబెట్టేస్తుంటే పవన్ కళ్యాణ్ ఎందుకు స్పందించడం లేదు? ఎన్నికల్లో ఓట్ల కోసమే దేవుడి పేరు వాడుకుంటారా? కలెక్టర్ లేఖ రాసిందే తడవుగా రాత్రికి రాత్రే ఈ ఆలయ భూములను చదును చేసేశారు. ఇప్పటికే ఆ భూములను వేలం ద్వారా పలువురు రైతులు కౌలుకు పొందారు. బొర్రా రవికి ఏడెకరాలు, అబ్బూరి శ్రీనివాసరావు, అనుముల రామారావుకి, ఈపూరు నాగమల్లేశ్వరరావు అనే వ్యక్తులకు వ్యవసాయం చేసుకోవడానికి మే 15న కౌలుకు అనుమతులు ఇచ్చారు. వారి కౌలు గడువు ముగియక ముందే ఆఘమేఘాల మీద ఈ భూములను స్వాధీనం చేసుకుని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, గోల్ఫ్‌కోర్ట్‌లకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారు. 2017 లోనే ఈ ఆలయ భూములు కాజేయాలని టీడీపీ నాయకులు స్కెచ్ వేసుకున్నారు.

## జగన్.. వైద్య కళాశాలల పీపీపీ విధానంపై బహిరంగ చర్చకు సిద్ధమా?

ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. పీపీపీ విధానంలో బోధనాసుపత్రులను నిర్వహించడం వల్ల వైద్య విద్య మెరుగుపడుతుందని, రోగులకు ఉత్తమ వైద్యసేవలు అందుతాయని చెప్పారు. ఎన్టీఆర్ వైద్య ట్రస్టు సేవలూ యథావిధిగా కొనసాగుతాయన్నారు. వైద్య కళాశాలల యాజమాన్య హక్కులు ప్రభుత్వం వద్దే ఉంటాయని, ప్రస్తుతం ఆరు కొత్త వైద్య కళాశాలల నిర్వహణ ఎలా ఉందో.. పీపీపీ విధానంలోనూ అలాగే కొనసాగుతుందని చెప్పారు. ప్రైవేటీకరణ, పీపీపీ విధానం అమలు మధ్య ఎంతో వ్యత్యాసం ఉందన్న ఆయన.. ఇవేం తెలియకుండా వైకాపా నేతలు నోరు పారేసుకుంటున్నారని మండిపడ్డారు. "తాడేపల్లిలో జగన్ ప్యాలెస్ నిర్మించుకున్నారు. విశాఖలో ప్యాలస్ సరేసరి, నిత్యం స్వార్థపూరితంగా వ్యవహరించే జగన్ జిల్లాల్లో పార్టీ కార్యాలయాల నిర్మాణంపై చూపిన శ్రద్ధ.. వైద్య కళాశాలల నిర్మాణాలపై పెట్టలేదు. అసంపూర్తిగా అరకొర సౌకర్యాలతో వదిలేశారు. ఈ పరిస్థితుల్లో వైద్య విద్యను పేద విద్యార్థులకు చేరువ చేయాలన్న ఉద్దేశంతో 10 వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో నడపాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. దీనికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తొలి దశలో ఆదోని, మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, మలివిడతలో పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం కళాశాలలను అభివృద్ధి చేస్తాం" అని సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. గత వైకాపా పాలనలో 17 కొత్త వైద్య కళాశాలల నిర్మాణాలకు సుమారు రూ.8,400 కోట్లు ఖర్చు పెట్టాలని, కానీ అప్పటి ప్రభుత్వం మాత్రం కేవలం రూ.1,451 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టిందని సత్యకుమార్ తెలిపారు. జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలోని వైద్య కళాశాలలో రూ.168 కోట్ల విలువైన బిల్లులను చెల్లించకుండా పెండింగులో పెట్టారని విమర్శించారు. కళాశాలల నిర్మాణాలకు సంబంధించిన నిధులను సైతం జగన్ ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపించారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) మంజూరు చేసిన సీట్లలో గత వైకాపా ప్రభుత్వం కేవలం 50శాతం సీట్లను మాత్రమే కన్వీనర్ కోటా కింద కేటాయించిందని, మిగిలిన వాటిలో 35శాతం సీట్లను బి కేటగిరీ కింద కేటాయించి.. ఒక్కో సీటుకు రూ.12 లక్షల ఫీజు ఖరారు చేసిందని చెప్పారు. అంతేకాకుండా 15శాతం సీట్లను సీ కేటగిరీ కింద కేటాయించి.. రూ.20 లక్షల చొప్పున ఫీజు ఖరారు చేసినట్లు తెలిపారు. లాభాపేక్ష లేకుండా కళాశాలలు నిర్వహించాలన్న షరతులను పీపీపీ విధానంలో ప్రభుత్వం విధిస్తుందని, బహిరంగ చర్చకు వస్తే.. అన్నీ వివరించేందుకు సిద్ధంగా ఉన్నానని సత్యకుమార్ అన్నారు. హైదరాబాద్‌లో 'సృష్టి' సంతాన సాఫల్య కేంద్రంలో అక్రమాల కేసులో ఏపీకి చెందిన ముగ్గురు వైద్యులపై అభియోగాలు నమోదైన విషయం తెలిసిందే. దీంతో ఏపీ ప్రభుత్వం ఆ ముగ్గురు వైద్యులపై చర్యలు తీసుకుంది. ఆంధ్ర వైద్య కళాశాల అనస్తీషియా విభాగాధిపతి డాక్టర్ రవి, గైనకాలజీ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉషాదేవి, శ్రీకాకుళం వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ విద్యుల్లతపై సస్పెన్షన్ వేటు వేసింది. ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఆదేశాలతో ముగ్గురిని సస్పెండ్ చేస్తూ సంబంధిత శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

## రాహుల్ గాంధీ ప్రధాని కావడం దేశానికి అవసరం

రాహుల్ గాంధీ ప్రధాని కావడం దేశానికి చాలా అవసరమని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని పార్టీ నేతలను ఉద్దేశించి మాట్లాడారు. అందరం కలిసికట్టుగా పనిచేసి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. "ఎన్నికల ముందు పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ లేదా ప్రభుత్వ పదవిలో ఏదో ఒకటి తప్పకుండా వస్తుంది. కాంగ్రెస్ పార్టీ అజేయంగా ఉండేందుకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేపట్టే ప్రతి పనికి సీఎం రేవంత్‌రెడ్డితోపాటు కేబినెట్ అంతా అండగా ఉంటుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించేందుకు, సవాళ్లను ఎదుర్కొని న్యాయం చేసేందుకు ముందుకు వెళ్తున్నాం. స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ పరిమితిని భారత రాష్ట్ర సమితి పెట్టింది. 42 శాతం రిజర్వేషన్ బిల్లును భాజపా రాష్ట్రపతి దగ్గర ఆపింది. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితి, భాజపా కుట్ర దాగి ఉంది" అని భట్టి విమర్శించారు. పార్లమెంటు సభ్యులకు కీలక విజ్ఞప్తి చేశారు. దేశంపై ప్రేమ ఉంటే, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలనే తపన ఉంటే తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇది కేవలం వ్యక్తిగత మద్దతు కోసం కాదని, భారత గణతంత్ర స్ఫూర్తిని నిలబెట్టడం కోసం వేసే ఓటు అని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఉభయ సభల ఎంపీలకు ఆదివారం ఆయన ఒక లేఖ రాశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ విప్ జారీ చేయదని, ఓటింగ్ రహస్య బ్యాలెట్ పద్ధతిలో జరుగుతుందని గుర్తుచేశారు. అందువల్ల, ప్రతి ఒక్కరూ తమ అంతరాత్మ ప్రబోధం మేరకే నడుచుకోవాల్సిన నైతిక బాధ్యత ఉందని ఆయన తన లేఖలో పేర్కొన్నారు.

# వైసీపీ ఒక విషపు వృక్షం - కార్మికశాఖమంత్రి సుభాష్ ఎద్దేవా

- విషప్రచారాలను చేయడంలో వైసీపీ విష వృక్షంగా తయారైందని రాష్ట్ర కార్మిక శాఖ
- మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎద్దేవా చేశారు.

**గాయత్రి వార్తలు: అమరావతి సెప్టెంబర్ 9:-**
రాష్ట్రంలోని శెట్టి బలిజ సామాజికవర్గాన్ని ఓసిల్లో చేరుస్తున్నారంటూ వైసీపీ కోనసీమ జిల్లా అధ్యక్షడు చీర్ల జగ్గిరెడ్డి చేస్తున్న దుష్ప్రచారాన్ని మంత్రి ఖండించారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జగ్గిరెడ్డి అవగాహన రాహిత్యంతో అసత్య ప్రచారాలు చేస్తున్నారని మంత్రి సుభాష్ మండిపడ్డారు.
మూడు పర్యాయాలు ఎమ్మెల్యే గా పని చేసిన జగ్గిరెడ్డి అవగాహన లోపం ఉందనేది ఆయన మాటలతీరుతో అర్ధమవుతోందన్నారు. వైసీపీ జిల్లా అధ్యకుడిగా ఉన్న వ్యక్తి కనీసఅవగాహన లేకుండా మాట్లాడడం శోచనీయమన్నారు.శెట్టి బలిజల గురించి మాట్లాడే నైతిక అర్హత జగ్గిరెడ్డికి లేదని సుభాష్ స్పష్టం చేశారు.ఫొటోలతో ప్రచారం చేసుకోవడమనేది వైసీపీ నాయకులకు అలవాటు అని, తమకు వారిలా ఫోటోలు పిచ్చి లేదని మంత్రి తెలియజేశారు. ఫోటోల పిచ్చితోనే 11 స్థానాలకే పరిమితమైన వారిలో జ్ఞానోదయం రావడం లేదని సుభాష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తమ ధోరణిని మార్చుకోకపోతే ఒకటికే పరిమితం కావలసి వస్తుందన్నారు, బిసిల రక్షణకోసం ప్రత్యేక చట్టం తీసుకు రావాలన్న కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉందన్నారు. ఈనెల 12న విజయవాడలో బిసి మంత్రులు శాసనసభ్యులతో సమావేశం కూడ నిర్వహిస్తున్నామన్నారు.స్థానిక సంస్థల్లో బిసిల రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించిన వైసీపీ నేడు బిసీల పట్ల మొసలీ కన్నీరు కారుస్తోందన్నారు. బిసీలకు అగ్రతాంబూలం ఇచ్చిన పార్టీ తెలుగుదేశమని, బార్లు, వైన్ షాపుల్లో శెట్టిబలిజలకు అవకాశం కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుందని సుభాష్ తెలియజేశారు.సూపర్ సిక్స్ సూపర్ హిట్ కావడంతో వైసీపీ నాయకులకు దిమ్మతిరిగి అవాకులు చవాకులు మాట్లాడుతున్నారన్నారు. యూరియా పై కూడ రైతుల్లో అనవసరం భయాందోళనలు కల్పించి దుష్ప్రచారానికి వైసీపీ తెర తీసిందని మంత్రి సుభాష్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనదక్షత వల్ల రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా చేశారన్నారు.రాష్ట్రంలో యూరియా కొరత ఉందనడం ఇది పూర్తిగా అవాస్తవమన్నారు.కేవలం రైతులను భయాందోళనలకు గురిచేసి రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశంతోనే వైసీపీ విష ప్రచారానికి తెరలేపిందని సుభాష్ వెల్లడించారు.జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఏటా సగటున 5 లక్షల టన్నుల యూరియా మాత్రమే రైతులకు అందించారని కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ ఖరీఫ్ సీజన్‌లో 7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులోకి తెచ్చామని ఆయన వివరించారు.ఇప్పటికే ఆగస్టు నెలాఖరు నాటికి 5,69,712 టన్నులు, ఈ నెలలో 94,482 టన్నులు సరఫరా చేశారని తెలిపారు. మరో 40 వేల మెట్రిక్ టన్నులు ఈ నెల 10వ తేదీలోగా రైతులకు చేరనుందని సుభాష్ చెప్పారు.వాస్తవాలు ఇలా ఉంటే, కొరత ఉందంటూ తప్పుడు కథనాలతో కృత్రిమ కొరతను సృష్టించడం వైసీపీ దిగజారుడుతనానికి నిదర్శనమని ఆయన విమర్శించారు గత ఐదేళ్లలో వ్యవసాయ రంగాన్ని జగన్ రెడ్డి పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు కూటమి ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణను అడ్డుకునేందుకే వైసీపీ తప్పుడు ప్రచారాలు, డ్రామాలకు తెరలేపింది, ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారన్నారు.

# యూరియా కొరతకు దళారులే కారణం: వైఎస్ఆర్సీపీ నేతల విమర్శ

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
శ్రీకాళహస్తి పట్టణంలో "అన్నదాత పోరు" ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ప్రారంభమయ్యే ముందు మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తల్లి ఆకస్మిక అస్వస్థతకు గురవడంతో ఆయన హుటాహుటిన ఆసుపత్రికి బయలుదేరారు. తరువాత ఆర్డీవో కార్యాలయం ఎదుట జరిగిన నిరసన కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, సత్యవేడు సమన్వయకర్త రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

- రైతు వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.
- సీఎం చెప్పినట్టుగానే వ్యవసాయాన్ని దండగగా మార్చేస్తున్నారని విమర్శించారు.
- యూరియా సహా రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.
- ఉచిత పంటల బీమాను పునరుద్ధరించి అందరికీ వర్తింపజేయాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు.




రైతు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, రైతులతో కలిసి పట్టణంలోని పార్టీ కార్యాలయం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మెమోరాండం సమర్పించి, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి ఎరువులు పక్కదారి పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే వర్షాల కారణంగా దెబ్బతిన్న రైతులకు తక్షణం ఇన్పుట్ సబ్సిడీ అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, పార్లమెంట్ పరిశీలకులు ఓడూరు గిరిధర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వయ్యాల కృష్ణారెడ్డి, బత్రి సుదర్శన్ రెడ్డి, సిద్దాగుంట సుధాకర్ రెడ్డి, జడ్పీటీసీ సంధ్యారాణి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఏర్పేడు మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, రేణిగుంట మండల అధ్యక్షుడు గంగారి రమేష్, తొట్టంబేడు మండల అధ్యక్షుడు కోగిలి సుబ్రహ్మణ్యం, ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి, పగడాల రాజు, రేణిగుంట టౌన్ ప్రెసిడెంట్ ప్రభాకర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాషతో పాటు గోర, శ్రీవారి సురేష్, పటాన్ ఫరీద్, మున్నా రాయల్, జయ శ్యామ్ రాయల్, ఉత్తరాజీ శరవణ కుమార్, గోవిచంద్రాయ నాయుడు, భాస్కర్ ముదిరాజ్, కంటా ఉదయ్ కుమార్, డాక్టర్ శంకర్, పసాల కృష్ణయ్య, మధు రెడ్డి, చెంచయ్య నాయుడు, నాగరాజు, కోళ్లూరు హరినాయుడు, పసల సుమతి, ఫజల్, పంతులు, ముత్తు, పసల సురేష్, శివకుమార్ యాదవ్, వెంకీ, సురేంద్ర యాదవ్, ఊరందరు దిలీప్, సాగిరాభి, షర్మిల ఠాగూర్, సునీత సింగ్, బీరేంద్ర వర్మ, ఉమ్మడి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మాధవి, గవర్ల కృష్ణయ్య, మణి నాయుడు, దయాకర్ రెడ్డి, దివాకర్ రెడ్డి, ఆపరింజ రాజు, నిరంజన్ రెడ్డి, రమేష్, పలని, దామోదర్ రెడ్డి, భాస్కర్ నాయుడు, హరిచంద్ర రెడ్డి, చలపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆదాని స్మార్ట్ మీటర్లు వద్దు సాధారణ మీటర్లు ముద్దు

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు :**
శ్రీకాళహస్తి పట్టణంలోని ఎలక్ట్రికల్ ఏడి కార్యాలయంలో, ఆదాని స్మార్ట్ మీటర్లు మరియు ట్రూ అప్ చార్జీల పేరుతో సామాన్య ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపుతున్న విషయంపై కాంగ్రెస్ పార్టీ తరఫున వినతిపత్రం సమర్పించారు. తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు, శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో ఈ వినతిపత్రాన్ని ఎలక్ట్రికల్ ఏడి సుబ్రహ్మణ్యం గారికి అందజేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ విద్యుత్ శాఖ స్మార్ట్ మీటర్ల పేరుతో కొన్ని కార్పొరేట్ కంపెనీలకు మేలు చేసే విధంగా సామాన్య ప్రజలపై భారాన్ని మోపుతోంది. పేదల ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి. లేకపోతే కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్ర స్థాయిలో ఉద్యమం చేపడతాం అని హెచ్చరించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ ట్రూ అప్ చార్జీల పేరిట విద్యుత్ బిల్లులపై అధిక భారం మోపడం వల్ల పేద ప్రజల నిత్యావసరం అయిన విద్యుత్తు మరింత ఖరీదైపోతోంది. ఈ చార్జీలను పూర్తిగా రద్దు చేసి, పేద ప్రజలకు మేలు చేకూరేలా చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, పట్టణ యువజన అధ్యక్షులు అంటోని, మండల యువజన అధ్యక్షులు నవీన్, రేణిగుంట మండలం యువజన అధ్యక్షులు ఆసిఫ్, రేణిగుంట మండలం ఓబిసి అధ్యక్షులు నగేష్, అలాగే నాయకులు నాగరాజు, తేజ తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యామ్నాయ శక్తిగా సీపీఎం

**- కందారపు మురళి**

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
దేశంలో ప్రజాస్వాతంత్రాన్ని కాపాడే అసలైన అతిపెద్ద రాజకీయ ప్రత్యామ్నాయ శక్తిగా సీపీఎం ఆవిర్భవించనుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందారపు మురళి అన్నారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో మంగళవారం సీపీఎం జిల్లా స్థాయి ముఖ్య కార్యదర్శుల సమావేశం జరిగింది. పార్టీ బలోపేతంపై కార్యదర్శులకు మురళీ దిశా నిర్దేశం చేశారు. గత వైసిపి, ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు రాష్ట్రాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉప రాష్ట్ర పతి ఎన్నికలో ఈ నాలుగు పార్టీలు అనుసరిస్తున్న ధ్వంద వైఖరి ఆ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని విమర్శించారు. మోడీ విధానాల వల్ల కార్మిక లోకానికి తీరని నష్టం వాటిల్లుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి పారిశ్రామిక సెక్టార్ పరిధిలోని కార్బన్, వింగ్ టెక్ పరిశ్రమలు కార్మికులను రోడ్డున పడేసినా కూటమి నాయకులకు చీమకుట్టినట్లు లేదని మండిపడ్డారు. వేల ఉద్యోగాలు పేరతో ఉచితంగా భూములు, రాయితీలు పొందిన కార్పొరేట్ యాజమాన్యాలు కార్మికులను తీరా నట్టేట ముంచేస్తున్నా ప్రశ్నించలేని స్థితిలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే ఉన్నారని విమర్శించారు. వీరి తండ్రిగారైన బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి కార్మికుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ అండగా నిలిచేవారనీ గుర్తు చేశారు. సుధీర్ రెడ్డి కూడా తండ్రి బాటలో పయనించాలని విజ్ఞప్తి చేశారు. సీపీఎం జిల్లా నేతలు అంగేరి పుల్లయ్య, జీ.బాలసుబ్రమణ్యం, గంధం మణి, పెనగడం గురవయ్య తదితరులు పాల్గొన్నారు.




## వైసీపీ ఒక విషపు వృక్షం- కార్మికశాఖమంత్రి సుభాష్ ఎద్దేవా

**గాయత్రి వార్తలు**



విషప్రచారాలను చేయడంలో వైసీపీ విష వృక్షంగా తయారైందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎద్దేవా చేశారు.రాష్ట్రంలోని శెట్టి బలిజ సామాజికవర్గాన్ని ఓసిల్లో చేరుస్తున్నారంటూ వైసీపీ కోనసీమ జిల్లా అధ్యక్షడు చీర్ల జగ్గిరెడ్డి చేస్తున్న దుష్ప్రచారాన్ని మంత్రి ఖండించారు.మంగళవారం వెలగపూడి సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జగ్గిరెడ్డి అవగాహన రాహిత్యంతో అసత్య ప్రచారాలు చేస్తున్నారని మంత్రి సుభాష్ మండిపడ్డారు.మూడు పర్యాయాలు ఎమ్మెల్యే గా పని చేసిన జగ్గిరెడ్డి అవగాహన లోపం ఉందనేది ఆయన మాటలతీరుతో అర్ధమవుతోందన్నారు. వైసీపీ జిల్లా అధ్యకుడిగా ఉన్న వ్యక్తి కనీసఅవగాహన లేకుండా మాట్లాడడం శోచనీయమన్నారు.శెట్టి బలిజల గురించి మాట్లాడే నైతిక అర్హత జగ్గిరెడ్డికి లేదని సుభాష్ స్పష్టం చేశారు.ఫొటోలతో ప్రచారం చేసుకోవడమనేది వైసీపీ నాయకులకు అలవాటు అని, తమకు వారిలా ఫోటోలు పిచ్చి లేదని మంత్రి తెలియజేశారు. ఫోటోల పిచ్చితోనే 11 స్థానాలకే పరిమితమైన వారిలో జ్ఞానోదయం రావడం లేదని సుభాష్

## మాజీ ఎమ్మెల్యేను పరామర్శించిన జిల్లా అధ్యక్షులు

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు :**



శ్రీకాళహస్తిలో రైతన్నకు తోడుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అన్నదాత పోరు నిరసన కార్యక్రమానికి ర్యాలీగా బయలుదేరుతున్న సమయంలో శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి తల్లి ఇంట్లో అకస్మారక స్థితిలోకి వెళ్లడంతో విషయం తెలుసుకొని హుటాహుటిన నిరసన కార్యక్రమము నుండి హాస్పిటల్ కి బయలుదేరి వెళ్లారు రైతన్న నిరసన కార్యక్రమం అనంతరం హాస్పిటల్ వద్ద బియ్యపు మధుసూదన్ రెడ్డి పరామర్శించి వారి తల్లి ఆరోగ్య క్షేమాలను అడిగి తెలుసుకున్న ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి , ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, సత్యవేడు సమన్వయకర్త రాజేష్ తదితర వైఎస్ఆర్సిపి శ్రేణులు. మాజీ ఎమ్మెల్యే ను శ్రీకాళహస్తి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాస్పిటల్ వద్దకు వచ్చి పరామర్శించారు.

## కూటమి ప్రభుత్వంలోనే రైతులకు మేలు

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**



వైసీపీ హయాంలోనే రైతులు నానా ఇబ్బందులకు గురయ్యారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జయచంద్రనాయుడు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి మరియు వ్యవసాయశాఖ మంత్రి రైతుల కోసం పనిముట్లను సబ్సిడీ ధరలకు అందించడం, విత్తనాలు మరియు ఆధునిక పిచికారి యంత్రాలను దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో పంపిణీ చేయడం జరిగిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ధర స్థిరీకరణ నిధులు విడుదల చేయడం కూడా జరిగిందని చెప్పారు. మన జిల్లాలో మామిడి రైతులకు కిలోకు అదనంగా నాలుగు రూపాయల గిట్టుబాటు ధర కల్పించగా, ఉల్లి రైతులకు గిట్టుబాటు ధర కల్పించిన ఘనత మా ముఖ్యమంత్రి మరియు వ్యవసాయశాఖ మంత్రికే దక్కిందని తెలిపారు. యూరియా ఎక్కడా బ్లాక్ మార్కెట్ జరగలేదని, రైతు సేవా కేంద్రాలు మరియు రైతు సహకార సంఘాల ద్వారా కేవలం రూ.270కి యూరియా బస్తా పంపిణీ చేయడం జరిగిందని, అందువల్ల యూరియా కొరత మన జిల్లాలో ఎక్కడా లేదని అన్నారు. కానీ వైయస్సార్ సిపి నాయకులు కావాలనే రాజకీయ దురుద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారని వాపోయారు.

## శ్రీకాళహస్తి నుంచి బస్సు సర్వీసులు పెంచండి.. సార్

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**




శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు శ్రీకాళహస్తి బస్సు డిపో నుండి వివిధ ప్రాంతాలకి బస్సు సర్వీసులు పెంచాలని టీడీపీ నాయకులు టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ డీవీ నారాయణ, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు కాసరం రమేష్, వాకచర్ల గురప్ప శెట్టి లు కోరారు. మంగళవారం శ్రీకాళహస్తి డిపో మేనేజర్ చంద్రయ్య గారిని కలిసి లేఖను ఆయనకి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నైకి ప్రస్తుతం ఉన్న బస్సు సర్వీసులు సరిపోవటం లేదని స్థానికుల నుంచి వచ్చిన వినతుల మేరకు శ్రీకాళహస్తి డిపో నుంచి బస్సు సర్వీసులని పెంచాలని కోరామనన్నారు. పొరుగున ఉన్న తమిళనాడు రాష్టానికి మధాహ్నం మూడు తరువాత శ్రీకాళహస్తి నుంచి బస్సు సర్వీసులే లేవని దీనివల్ల భక్తులు ఇబ్బందులు పడుతున్న విషయం నాయకుడి దృష్టికి వచ్చిందని చెప్పారు. అదే తమిళనాడు డిపో నుంచి అర్ధరాత్రి వరకు బస్సులు తిరుగుతున్నాయని దీని వల్ల మన సంస్థకి ఆదాయం తగ్గిపోతోందని సర్వీసులు పెంచాల్సిందిగా కోరామన్నారు. అదేవిదంగా గతంలో శ్రీకాళహస్తి పుణ్య క్షేత్రం నుంచి విజయవాడ, నెల్లూరు డిపో కి బస్సులు నడిచేవని వాటిని తొలగించారని వాటిని తిరిగి పునః ప్రారంభించాలని కోరారు. అలాగే ఉదయం ఆరు గంటల నుంచి నాయుడుపేట కి బస్సులు లేవని ఆ సమయంలో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని తెలియజేస్తూ డిపో మేనేజర్ కి వినత పత్రం అందించమన్నారు.

గాయత్రి వార్తలు
10-09-2025

## హైదరాబాద్, విజయవాడల్లో ఓజి ప్రీ రిలీజ్ ఈవెంట్స్

## హైదరాబాద్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా చిరు ?




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న 'ఓజీ' సినిమా విడుదల తేదీ దగ్గరపడుతున్న కొద్దీ, అభిమానుల్లో ఉత్కంఠ పెరుగుతోంది. యంగ్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా, సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ఈ నెల 19న విజయవాడ, 21న హైదరాబాద్ లో రెండు భారీ ప్రీ-రిలీజ్ ఈవెంట్లు- నిర్వహించనున్నట్టు- సమాచారం. హైదరాబాద్ ఈవెంట్‌కు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యే అవకాశముందని సినీ వర్గాల్లో బలమైన చర్చ సాగుతోంది. తమ్ముడు పవన్ కళ్యాణ్ సినిమాకు అన్నయ్య చిరంజీవి వస్తే, అది మెగా ఫ్యాన్స్‌కి డబుల్ సెలబ్రేషన్ అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. చిరు-పవన్ కలిసి చాలా కాలం తరువాత ఒకే వేదికపై కనిపించనుండడం ఈ ఈవెంట్‌కు మరింత ప్రత్యేకతను తెస్తుంది. 'ఓజీ' పై అంచనాలు నేడు దేశీయ మార్కెట్‌లో మాత్రమే కాదు, విదేశాల్లో కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి. నార్త్ అమెరికాలో ఇప్పటికే లక్షలాది టికెట్లు అడ్వాన్స్ బుకింగ్‌లో అమ్ముడవుతున్నాయి. అక్కడి డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు ఈ ఫిల్మ్ పెద్ద హిట్టు- అని ముందే ఊహిస్తున్నాయి. టీజర్, గ్లింప్స్, సాంగ్స్‌కు భారీ రెస్పాన్స్ రావడం వలన ఈ క్రేజ్ మరింత పెరిగింది. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ గ్యాంగ్‌స్టర్ లుక్‌లో కనిపించనున్నట్టు- సమాచారం. అంతేకాదు, డ్యూయెల్ పాత్ర పోషించినట్టు- ఇండస్ట్రీ టాక్. ఈ చిత్రం ద్వారా పవన్ తన ఫ్యాన్స్‌కి మళ్లీ మాస్ ట్రీ-ట్ ఇవ్వాలని ఫిక్స్ అయిపోయాడు. ఇటీ-వల హరిహర వీరమల్లుతో నిరాశలో ఉన్న అభిమానులు, క్షఏ ద్వారా ఊపిరి పీల్చుకోవాలని భావిస్తున్నారు. ఈ సినిమాకు ఎస్.ఎస్. తమన్ సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్ అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా చేస్తున్నాయి . ఓజీ బ్యాగ్రౌండ్ స్కోర్ మరో లెవెల్‌లో ఉండబోతుందని టాక్. ఈ సినిమా కోసం థమన్ బాగానే హార్డ్ వర్క్ చేస్తున్నాడట.

## మమ్ములను శతృవుల్లా ఎందుకు చూస్తున్నారు

## మేమేం తప్పు చేశాం..నటుడు మోహన్ లాల్



అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ అధ్యక్షురాలిగా శ్వేతా మేనన్ ఇటీవల ఎన్నికయ్యారు. ఆమె కంటే ముందు ఆ పదవిలో ఉన్న మోహన్‌లాల్ తాను రాజీనామా చేసేందుకు దారితీసిన పరిస్థితుల గురించి తాజాగా మాట్లాడారు. తనతో పాటు, తన కార్యనిర్వాహక కమిటీ-లోని ఇతర సభ్యులను చాలామంది శత్రువుల్లా చూస్తున్నారన్నారు. అధ్యక్షుడు అనేది కేవలం ఒక పదవి. ఏదైనా సమస్య వస్తే దానికి అధ్యక్షుడు ఒక్కడే కారణమా? చాలామంది నాపై శత్రుత్వం పెంచుకున్నారు. అలా అని అందరూ నన్ను ద్వేషించారని నేను చెప్పడం లేదు. ఏదేమైనా నన్ను శత్రువులా ఎందుకు చూస్తున్నారో ఇప్పటికీ అర్థంకావడం లేదు. నాతోపాటు- రాజీనామా చేసిన ఇతర వ్యక్తులు తిరిగి కమిటీ-లోకి వస్తారా, లేదా అనేది పూర్తిగా వారి నిర్ణయం. అధ్యక్షురాలిగా శ్వేతా మేనన్‌ను ఎన్నుకోవడం గొప్ప విషయం. ఎందుకంటే గతంలో మహిళలు చర్చించలేకపోయిన విషయాలు ఇప్పుడు వారు సంకోచం లేకుండా చర్చించుకోవచ్చు. 'అమ్మ'కు సపోర్ట్ ఇవ్వడానికి నేనెప్పుడూ సిద్ధంగానే ఉంటాను అని తెలిపారు. ఇక అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్‌కు నాయకత్వం వహించడానికి యువకులు ఎందుకు ముందుకురావడం లేదనే ప్రశ్నకు మోహన్‌లాల్ సమాధానమిచ్చారు. 'యువకులు ముందుకురావాలని మనం అనుకుంటే సరిపోదు. వారు బాధ్యత తీసుకోవడానికి సిద్ధంగా ఉండాలి. బహుశా వారికి అంత సహనం లేదేమో' అని తెలిపారు. మలయాళ చిత్ర పరిశ్రమపై జస్టిస్ హేమ కమిటీ- గతేడాది ఓ నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ చిత్ర సీమలో పనిచేసే మహిళలు క్యాస్టింగ్ కౌచ్, లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నారని ఆ నివేదికలో హేమ కమిటీ- పేర్కొంది. దీంతో అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ అప్పటి అధ్యక్షుడు మోహన్‌లాల్ రాజీనామా చేశారు. ఆయనతో పాటు 17 మంది సభ్యులు ఉన్న మొత్తం పాలక మండలి తమ పదవుల నుంచి వైదొలిగింది.

## ఎఐ సాయంతో అశ్లీల కంటెంట్


## హైకోర్టును ఆశ్రయించిన నటి ఐశ్వర్యారాయ్



బాలీవుడ్ స్టార్ నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. తన అనుమతి లేకుండా తన ఫోటోలతో పాటు- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా సృష్టించబడుతున్న అశ్లీల చిత్రాలను అడ్డుకోవాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తన వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- ఐశ్వర్య పేర్కొంది. అయితే ఈ కేసు నేడు విచారణకు రాగా.. ఐశ్వర్య తరపున వాదించిన సీనియర్ అడ్వకేట్ సందీప్ సేథీ మాట్లాడుతూ.. ఐశ్వర్య రాయ్ చిత్రాలు కానీ, రూపం కానీ ఉపయోగించుకునే హక్కు ఎవరికీ లేదు. ఒక వ్యక్తి ఆమె పేరు ముఖాన్ని ఉపయోగించి ఆఇ ద్వారా డబ్బు సంపాదిస్తున్నాడు అని సేథీ వాదించారు. ఆమె పేరు రూపం ఎవరిదో లైంగిక కోరికలు తీర్చడానికి ఉపయోగించబడుతోంది. ఇది చాలా దురదృష్టకరం అని ఆయన కోర్టు ముందు పేర్కొన్నారు. అయితే ఐశ్వర్య పిటిషన్‌ని విచారించిన జస్టిస్ తేజస్ కరియా దీనిపై ప్రతివాదులకు వ్యతిరేకంగా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తామని సూచించింది. ఈ కేసు తదుపరి విచారణను నవంబర్ 7న జాయింట్ రిజిస్ట్రార్ ముందుకి.. ఆ తర్వాత జనవరి 15, 2026న కోర్టు ముందుకి వాయిదా వేసినట్లు- హైకోర్టు తెలిపింది.

## సల్మాన్ బ్యాటిల్ ఆఫ్ గల్వాన్

## కల్నల్ సంతోష్ బాబుపాత్రలో కండలవీరుడు




బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న వార్ డ్రామా 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' . ఈ సినిమాకు అపూర్వ లాఖియా దర్శకత్వం వహిస్తుండగా.. బాలీవుడ్ బ్యూటీ- చిత్రాంగద సింగ్ కథానాయికగా నటించబోతుంది. సల్మాన్ ఖాన్, చిత్రాంగద సింగ్ కలిసి నటిస్తున్న మొదటి చిత్రం ఇది. భారతదేశం-చైనా సరిహద్దులో 2020లో జరిగిన గల్వాన్ లోయ సంఘటన ఆధారంగా ఈ సినిమా తెరకెక్కబోతుంది. తాజాగా ఈ సినిమా షూటింగ్ ప్రారంభించినట్లు- సల్మాన్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. ఇక ఈ చిత్రంలో సల్మాన్ ఖాన్ తెలంగాణకు చెందిన వీర సైనికుడు, గల్వాన్ వీరుడు కల్నల్ సంతోష్ బాబు పాత్రలో నటించబోతున్నట్లు- సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## కొత్త చిత్రానికి శ్రీకారం



అజయ్ దిషన్, ధనుష నాయకానాయికలుగా గణేశ్ చంద్ర దర్శకత్వంలో రూపొందుతున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ చిత్రం 'బూకి'. వి.ఎ.ఎఫ్సి సమర్పణలో విజయ్ ఆంటోని ఫిల్మ్స్ కార్పొరేషన్, శరవంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై రామాంజనేయులు జవ్వాజీ నిర్మిస్తున్నారు. ఈ సినిమా పూజా కార్యక్రమాలతో సోమవారం ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి సత్యదేవ్ క్లాప్ కొట్టగా.. సి.కల్యాణ్ కెమెరా స్విచ్చాన్ చేశారు. మంచు లక్ష్మి స్క్రిప్ట్ అందించారు. విజయ్ ఆంటోని, రామాంజనేయులు గౌరవ దర్శకత్వం వహించారు. విజయ్ ఆంటోని మాట్లాడుతూ.."చాలా అద్భుతమైన బృందంతో చేస్తున్న సినిమా ఇది. ఫిబ్రవరిలో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నామ"న్నారు. దర్శకుడు మాట్లాడుతూ.."డైరెక్టర్‌గా ఇది నా తొలి సినిమా. విజయ్ ఆంటోని లేకపోతే నేను ఉండే వాడిని కాదు. సినిమా చాలా అద్భుతంగా వస్తుంది" అని అన్నారు. ఈ చిత్రంలో పాండియరాజన్, సునీల్, లక్ష్మి మంచు, ఇందుమతి, వివేక్ ప్రసన్న తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు విజయ్ ఆంటోని స్వరాలు సమకూరుస్తున్నారు.




## యాక్సిడెంట్ వార్తలు అబద్ధం: నటి కాజల్

అగ్ర కథానాయిక కాజల్ అగర్వాల్‌కు యాక్సిడెంట్ అయిందని పరిస్థితి విషమంగా ఉందంటూ సోషల్ మీడియాలో కొన్ని వార్తలు వచ్చాయి. తాజాగా వాటిపై కాజల్ స్పందించారు. తాను క్షేమంగానే ఉన్నానని ఆ వార్తలన్నీ రూమర్స్ మాత్రమేనని చెప్పారు. కాజల్‌కు యాక్సిడెంట్ అయిందనే వార్తలు సోమవారం సాయంత్రం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. ఆందోళన చెందిన అభిమానులు ఆమెను ట్యాగ్ చేస్తూ పోస్ట్‌లు పెట్టారు. దీనిపై కాజల్ స్పందిస్తూ ఈ వార్తలను ఖండించారు. నిజం చెప్పాలంటే అవి చూసి నేను నవ్వుకున్నాను. ఎందుకంటే ఇంతకుమించిన ఫన్నీ న్యూస్ ఉండదు. అవన్నీ పూర్తి అవాస్తవం. దేవుడి దయ వల్ల నేను క్షేమంగా, సురక్షితంగా ఉన్నాను. ఇలాంటి తప్పుడు వార్తలు నమ్మొద్దు, ప్రచారం కూడా చేయొద్దని మీ అందరినీ అభ్యర్థిస్తున్నాను. ఇలాంటి ఫేక్ న్యూస్‌లను షేర్ చేసే బదులు ఏవైనా నిజమైన వార్తలను నలుగురితో పంచుకోండి అంటూ నోట్ విడుదల చేశారు.

## 'రంగీలా' ఓ గొప్ప అనుభూతి: ఊర్మిళ

ఊర్మిళ కెరీర్‌లో గొప్పగా నిలిచిపోయిన చిత్రం 'రంగీలా'. రామ్ గోపాల్‌వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా విడుదలై 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఊర్మిళ ఇన్‌స్టా వేదికగా ఈ చిత్రంతో తన అనుబంధాన్ని పంచుకుంది. అంతేకాదు ఆమె, ఆమిర్ ఖాన్ నటించిన ఈ సినిమాలోని 'రంగీలారే' అనే పాటకి స్టెప్పులేస్తూ ఒక వీడియోను పోస్ట్ చేసింది. "ఇది కేవలం సినిమా కాదు. ఒక గొప్ప అనుభూతి. ప్రతి సన్నివేశం అద్భుతమైన ప్రపంచంలోకి తీసుకెళు_ంది. ప్రతి పాట కేవలం సంగీతం కాదు నవరసాల వేడుక. ముప్పై సంవత్సరాల క్రితం 'రంగీలా' మీలో ప్రతి ఒక్కరినీ ఆకర్షించిందని నేను కచ్చితంగా అనుకుంటున్నాను. నేటికీ అది మిమ్మల్ని ఆ మొదటి క్షణానికి తీసుకెళ్లే శక్తిని కలిగి ఉంది. నన్ను మీ జీవితాల్లో భాగం చేసుకుని, ప్రేమతో ఆలింగనం చేసుకున్నందుకు.. కలలు కనే ధైర్యం చేయగల స్థానంలో ఉంచినందుకు ధన్యవాదాలు. మీ ప్రేమ నా ప్రయాణంలో గొప్ప ఆశీర్వాదం. ధన్యవాదాలు"అని ఆ పోస్ట్‌లో రాసుకొచ్చింది.



## క్రిష్-4 సీరిస్‌కు రెడీ అంటున్న హృత్రిక్




బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ నటించిన చిత్రాల్లో 'క్రిష్' విశేష ఆదరణను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి కొనసాగింపుగా 'క్రిష్ 3' తెరకెక్కి మంచి విజయాన్ని అందుకుంది. ఈ ఫ్రాంచైజీలోనే 'క్రిష్ 4' రానుంది. దీనికి హృతిక్ రోషన్ దర్శకత్వం వహించనున్నారు. అయితే భారీ బడ్జెట్ కారణంగా దీని షూటింగ్‌ను ప్రారంభించలేకపోతున్నట్లు- హృతిక్ తండ్రి రాకేశ్ రోషన్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. తాజాగా దీనిపై ఆయన అప్‌డేట్ ఇచ్చారు. బడ్జెట్‌పై అవగాహన వచ్చిందన్నారు. తాము ఎంత ప్రయత్నించినా ఈ సినిమాకు బడ్జెట్ సమకూరడం లేదని అందుకే ఇది ఆలస్యమవుతోందని గతంలో రాకేశ్ తెలిపారు. నాలుగో భాగాన్ని మరింత గ్రాండ్‌గా తీయాలని ఒకవేళ బడ్జెట్ తగ్గించాలని చూస్తే.. ఈ చిత్రం ఓ సాధారణ కథలా అయిపోతుందని చెప్పారు. తాజాగా దీనిపై ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. 'స్క్రిప్ట్ రాయడానికి పెద్దగా సమయం పట్టదు. కానీ, బడ్జెట్ విషయంలో ఒత్తిడి వల్లే ఇన్ని రోజులు ముందుకువెళ్లలేకపోయాం. ఇప్పుడు ఈ సినిమాకు ఎంత బడ్జెట్ అవుతుంది అనే దానిపై మాకు అవగాహన వచ్చింది. ప్రస్తుతం దీని పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రీ ప్రొడక్షన్ పనులకు ఎక్కువ సమయం ప–÷–టటొ–చ్చు. వచ్చే ఏడాదిలో చిత్రీకరణను ప్రారంభిస్తాం. 2027లో దీన్ని మీ ముందుకు తీసుకురావాలని భావిస్తున్నామని తెలిపారు. 'క్రిష్' సిరీస్ చిత్రాలకు దర్శకత్వం వహించిన రాకేశ్ రోషన్ నాలుగో భాగానికి కూడా తెరకెక్కించనున్నారని గతంలో వార్తలు వచ్చాయి. వాటికి చెక్ పెడుతూ తన కుమారుడు హృతిక్ రోషన్ దర్శకత్వంలో 'క్రిష్ 4' వస్తుందని తెలిపారు. ఇక ఈ సిరీస్ చిత్రాలు వరుసగా 2003, 2006, 2013 సంవత్సరాల్లో విడుదలైన విషయం తెలిసిందే.